# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 03 జూన్, 2026 | పేజీలు :08


## పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మానం

కలెక్టర్ హరిత



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ హరిత ఘనంగా సన్మానించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ వారికి ప్రశంసా పత్రాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, నీటి వనరుల పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, మొక్కల పెంపకం వంటి అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు చేపట్టిన వినూత్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్, పర్యావరణ విద్య అంబాసిడర్ కటకం మధుకర్, అధికారులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అపరెల్ పార్కు, సిరిసిల్ల మార్కెట్ యార్డులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి అపరెల్ పార్కు లో వరి ధాన్యం దిగుమతినీ పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టిందని తెలిపారు. నిన్నటి వరకు జిల్లాలో సుమారు 2,75,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. గత రబీ సీజన్‌లో 2,69,000 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరగగా, ఈసారి ఇప్పటికే గత ఏడాది కంటే 6,000 మెట్రిక్ టన్నులు అధికంగా కొనుగోలు జరిగిందన్నారు. ఇంకా జిల్లాలోని కొనుగోలు కేంద్రాల వద్ద మరో 35,000 మెట్రిక్ టన్నుల వరి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఈసారి వరి దిగుబడి గణనీయంగా పెరిగినప్పటికీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లర్ల వద్ద, గోదాముల వద్ద ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. మద్దతు ధర కొనుగోలులో ఎక్కడా జాప్యం లేకుండా, రైతుకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో పనిచేస్తోందన్నారు.

**బిజెపి రైతులపై కపట ప్రేమ వలకబోస్తుంది**

తెలంగాణ రాష్ట్రం నుంచి పరిమిత పరిమాణానికే మద్దతు ధర కొనుగోలు చేస్తామని కేంద్రం చెప్పడం సరికాదని, రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని అన్నారు. రైతుల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తేవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను ఉపయోగించుకోవద్దని విమర్శించారు.

**కేటీఆర్ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం**

వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగానే కేటీఆర్ తప్పుడు వ్యాఖ్యలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతగా కేటీఆర్ చెప్పుకోవడం సరికాదని, రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలోనే ఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రంలో ఏ ఒక్క సబ్‌స్టేషన్ వద్ద కూడా రైతులు విద్యుత్ సమస్యలపై ధర్నాలు చేసిన ఘటనలు కనిపించలేదని అన్నారు. ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తామని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు స్పష్టంగా ప్రకటించారని చెప్పారు. మోటార్లకు మీటర్లు పెడితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోమని సీఎం సవాల్ విసిరారని, అయితే ఒకవేళ మీటర్లు పెట్టకపోతే బీఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా అనే ప్రశ్నకు కేటీఆర్ సమాధానం చెప్పడం లేదని విమర్శించారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల
# పోలీస్ పతకాలకు ఎంపిక



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** పోలీస్ శాఖలో విశేషమైన సేవలు అందించి, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదానం చేసే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఉత్కృష్ట , అతి ఉత్కృష్ట, సేవ, ఉత్తమ సేవ పోలీస్ పతకాలకు జగిత్యాల జిల్లా నుండి 35 మంది పోలీస్ అధికారులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పతకాలకు ఎంపికైన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో నిబద్ధతతో, అంకితభావంతో సేవలందిస్తున్న అధికారులకు ఈ గుర్తింపు లభించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేసే సిబ్బందికి వారి సేవలకు తగిన గుర్తింపు ఎప్పటికైనా లభిస్తుందని అన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం నుంచి కూడా గౌరవం దక్కుతుందని తెలిపారు.ఈ పతకాలు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా మొత్తం పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకువస్తాయని అన్నారు.ఇప్పటికే పతకాలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది తమ సేవలను మరింత మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఉత్తమమైన పోలీసింగ్ అందించాలని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రాములు,పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకు
# నివాళులర్పించిన మంత్రి

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి అసువులు బాసిన అమరవీరులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ పాల్గొన్నారు.

**కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో:** జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్లో :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాలు, కోట్లాది మంది ప్రజల దశాబ్దాల పోరాటల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ నేడు ఎన్నో విజయాలను సాధిస్తూ ముందుకు సాగుతోందని మన చరిత్ర చాలా గొప్పదని నిజాం పాలన నుంచి మొదలుకొని ప్రత్యేక రాష్ట్ర



ఉద్యమం వరకు మన పూర్వీకులు చూపిన తెగువ, ఆత్మాభిమానం మనకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ పాలక వర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రామగిరి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరైనారు. వేడుకల్లో భాగంగా ఉదయం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు పూలతో నివాళులు అర్పించారు. తదుపరి స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నుండి జి.యం కార్యాలయం వరకు నిర్వహించిన తెలంగాణ రన్ లో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ ధూంధాం పాటలతో జానపద గీతాలపై నృత్య ప్రదర్శన చేసి అందరిని ఆకట్టుకున్నారు.జీ.ఎం.కార్యాలయంలో ఆర్జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ జాతీయ పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్.జి.3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఎపిఎ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. జబర్దస్త్ వెంకీ మంకీ టీం సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆలరించాయి.ఈ కార్యక్రమము లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, యాదయ్య, ఎస్వోటు జిఎంలు బి.వి.సత్యనారాయణ, సురేఖ,రాజేశ్వరి,లతో పాటు వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు,సేవా సభ్యులు పాల్గొన్నారు.

### చొప్పదండిలో

**ప్రజాపక్షం/చొప్పదండి :** అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధనలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంపై ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా స్వరాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. అందరూ కలిసి అభివృద్ధి చేసుకోవాలని వారి కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.నాగరాజు, వైస్ చైర్‌పర్సన్ పెరమండ్ల మానస గంగయ్యపాల్గొన్నారు.

## కరీంనగర్‌లో



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారంనాడు 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ బలగాల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. కమిషనరేట్ పరిపాలన కార్యాలయం వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్)వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. పతాకావిష్కరణ అనంతరం పోలీస్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు సిబ్బందికి, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లను పంపిణీ చేశారు.శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, ప్రజల రక్షణలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేసారు. ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, ఆర్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంటలో



**ప్రజాపక్షం/జమ్మికుంట :** ఎందరో మహానుభావుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. గాంధీ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ కోసం అమరులైన వీరులకు నివాళులర్పించి గద్దర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు విద్యార్థి నాయకుడిగా తెలంగాణ కోసం కొట్లాడి కేసులపాలై పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడం జరిగిందన్నారు. నేడు జమ్మికుంట పట్టణ ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ చైర్మన్‌గా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ కోసం అమరులైన విద్యార్థులను స్మరించుకుంటూ అమరులైనవారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గుట్టల మల్లిఖార్జున స్వామి, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మేనేజర్ జి.రాజిరెడ్డి, కౌన్సిలర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బిజేపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొలగాని రాజు, ఆలయ ఆఫీసర్లు అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

## మానకొండూర్‌లో




**ప్రజాపక్షం/మానకొండూర్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మానకొండూర్ మండలవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వి.వరలక్ష్మి , పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సీఐ శ్రీలత, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ బిజేపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సమ్మయ్య, ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నందగిరి రవీంద్రచారి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి,గసిగంటి సంపత్, వరహాల చారి, ప్రేమ్ కుమార్, పెంచాల రాజయ్య, కొండ్ర సురేష్, తోట శ్రీనివాస్, గుడాల మహేందర్ గౌడ్,కనకం కుమార్, బక్కారెడ్డి రేవెల్లి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




**ప్రజాపక్షం/కొత్తపల్లి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా మంగళవారం నగరంలోని పారమిత విద్యా సంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్ని పారమిత పాఠశాలలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ గొప్పదనాన్ని చాటే పాటలను పాడి తెలంగాణ చరిత్రను, గొప్పదనాన్ని తెలిపారు. సందేశాలను ఇచ్చి విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు తెలంగాణ ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేశ్, రశ్మిత, వియంయు ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ట కవిత, ప్రసాద్, సమన్వయ కర్తలు పాల్గొన్నారు.

### చొప్పదండిలో



**ప్రజాపక్షం/చొప్పదండి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు బత్తిని సంపత్‌ల నేతృత్వంలో ఎన్టీఆర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం చావుదాకా పోయి తెలంగాణను తెచ్చిన మహానుభావుడు కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎన్నో సంస్కరణలను తీసుకురావడమే కాకుండా తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. అమరవీరుల త్యాగ ఫలితంగా ఏర్పడిన వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, నాయకులు మాచర్ల వినయ్ కుమార్, నలుమాచు రామక్రిష్ణ, మాదూరి శ్రీనివాస్, ఎండి అజ్జు, ఎండి జహీర్, గాండ్ల లక్ష్మ ణ్, సీపెల్లి గంగ్యయ్య, వెల్మ స్వామి రెడ్డి, పెద్దెల్లి అనిల్ , వడ్ల కొండ శ్రీనివాస్, కొక్కుల రామ్మోహన్, మునిగంటి అంజి, జాడి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### పెద్దపల్లిలో

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గోదావరిఖని పట్టణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి నాయకులతో కలిసి తెలంగాణ అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు.అలాగే తెలంగాణ తల్లి, తెలంగాణ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.తర్వాత పట్టణంలోని ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని కార్మిక, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. చరిత్రను మర్చిపోయిన కాంగ్రెస్ పార్టీ నేతలు కెసిఆర్‌పై అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుజహీద్ పాషా, పోలాడి శ్రీనివాస రావు, బూరుగు వంశీకృష్ణ, బొబ్బిలి సతీష్, కృష్ణ స్వామి, పర్శ స్వాతి,పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల చిరకాల కోరికను తీర్చిన సోనియా గాంధీ

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** తెలంగాణ రాష్ట్ర సబ్బండ వర్గాల చిరకాల కోరికలను సోనియా గాంధీ ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన తెలంగాణ బిల్లును పెట్టి పాస్ చేసి తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించిందని, దానితో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ వేరువేరుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్, సంగీతం శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి, నాగుల సత్యనారాయణ గౌడ్ లు మాట్లాడారు. పేదలకు అపన్న హస్తాన్ని ఇచ్చే కార్యక్రమం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం కొనసాగుతుంది అన్నారు. కార్మిక ధార్మిక క్షేత్రాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోతుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏ ప్రాంత ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఆ ప్రాంతంకి నిధులు ఇస్తుందన్నారు. రైతన్నలకు, నేతన్నలకు, యువకులకు, మహిళలు కార్మికులకు అన్ని విభాగాలకు అన్ని ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఒక వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి 2 కండ్లలాగా ప్రజా పాలన ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, బాలరాజు, సూర దేవరాజు, విజయనిర్మల, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా వీడి.. గులాబి గూటికి



**ప్రజాపక్షం/వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట:** కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చరిన వీర్నపల్లి సర్పంచ్ దంపతులు గతకొంతకాలంగా సీపీఎం పార్టీలో పనిచేసిన వీన్నపల్లి సర్పంచ్ దంపతులు మల్లారపు అరుణ్ జ్యోత్స్న, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జూలపల్లి మనోజ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సిరిసిల్లా తెల్గాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కటీ ఆర్ సమక్షంలో గులాబి కండువా కప్పారు.కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, తుఉమ, న్యాలకొండ అరుణ, మల్లేషం, గుజ్జుల రాజిరెడ్డి, సామలదేవరాజ్, కళావతి, సురేశ్‌నాయక్, బోయినరవి తదీతరులున్నారు.

## ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి ఎక్సైజ్ & ప్రొహిబిషన్ స్టేషన్లో ఈనెల 4న వాహనాల వేలం పాట నిర్వహించనున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎంఏ జమీల్ ఒక ప్రకటనలో తెలిపారు.ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 4 గురువారం ఉదయం 10 గంటలకు ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్లో జరిగే వేలంపాటలో పాల్గొనాలని ఎస్ హెచ్ఓ జమీల్ తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ధర్మపురి:** ధర్మపురి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, వివిధ పార్టీల భాద్యులు, ఆయా పార్టీల అధ్యక్షులు జెండా ఎగురవేసి జాతీయ పతాకానికి వందనం చేశారు. ధర్మపురి తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పత్తి రవీందర్, ధర్మపురి కోర్ట్ లో జూనియర్ సివిల్ జడ్జ్ యోగి జానకి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, బిజెపి ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్ తదితరులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

## త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావం అనిరామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మంగళవారం రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు,కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం మనందరికీ గర్వకారణమైన రోజు అని అన్నారు.ఈ రాష్ట్ర సాధన కోసం ఎందరో చేసిన త్యాగాలు, పోరాటాలు, అంకితభావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటూ,రాష్ట్ర సాధన వెనుక ఉన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించబడిందని తెలిపారు. వ్యవసాయం,విద్య, వైద్యం,మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు తదితర రంగాల్లో రాష్ట్రం ముందడుగు వేసిందన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు శాఖ గత మూడు దశాబ్దాలుగా ఎంతో అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏవో శ్రీనివాస్,ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, స్పెషల్ పార్టీ మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో ట్యాబ్‌ల అందజేత




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల గీతా నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం సిరిసిల్ల నియోజక వర్గం స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని 2026 పదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మాయిల్ కార్యక్రమంలో భాగంగా బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక కార్యదర్శి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ విద్యార్థులకు ట్యాబులను అందజేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క గోల్ ఏంటిదని అడిగి తెలుసుకున్నారు. ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, గూడూరు ప్రవీణ్, దార్ల సందీప్, టిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య సిరిసిల్ల తెలంగాణ భవన్ లో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామారావు, సందీప్, కౌన్సిలర్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, జిల్లా గ్రంథాలయ శాఖ మాజీ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మాజీద్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రావు,పోలీస్ స్టేషన్ లో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ,ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ భీమ సంతోష్ ,రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి కరుణ, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ చెరుకు రాజన్న,మండల ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ,ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు వజ్ర ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మల్లయ్య ,ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ రవి లు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో సర్పంచ్ లు ,ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు.తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వ్యవసాయం సాగునీటి రంగం విద్య వైద్యం మౌలిక వసతులు సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర పురోగతి సాధించినట్లు తెలిపారు.తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ఉద్యోగులు సర్పంచ్ లు కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు ఐకెపి వివో ఏలు మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి విషయంలో ప్రజలందరూ సహకరించాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** ఎండాకాలంర నల్లనీటి ఎద్దడి విషయంలో పట్టణ ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో నల్లనీటి విషయంలో కొరత ఉన్న విషయం వాస్తవమేనని పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీరు పట్టుకున్న తర్వాత కులాయిని డమ్మీతో మూసివేయాలని, ఖాళీ ప్లాట్స్‌లో నల్ల కనెక్షన్స్ ఉన్నచోట డమ్మీతో మూసిఉంచాలని అలాగే ఏ వార్డులో నీటి సమస్య ఉన్నా ట్యాంకర్‌తో నీటి సరఫరా చేస్తున్నామని సమస్య ఉంటే స్థానిక కౌన్సిలర్‌కు గానీ మాకు గానీ సమాచారం ఇస్తే నీటి సరఫరా చేస్తామని తెలిపారు.

## ఘనంగా శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/చొప్పదండి :** మండలంలోని కోనేరుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు, ఆలయ కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం స్వామివారి కళ్యాణ మహోత్సవానికి మండల కాంగ్రెస్ నాయకులతో పాటు మండల అధ్యక్షులు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కాట్నపల్లి సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టే అశోక్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేశ్, వడ్లూరి అనూష శ్యామ్‌సుందర్, వల్లాల కృష్ణహరి, ఎడవెల్లి జనార్దన్, ఎన్నం మనోహర్, నెరువట్ల మల్లేశం, గాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్ మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎఎస్ఐ సదానందంకు సేవా పథకం అవార్డు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన ఏఎస్ఐ సదానందంకు పోలీస్ సేవా పథకం అవార్డు రావడం పట్ల కాలనీవాసులు జమ్మికుంట పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతులమీదుగా ఏఎస్ఐ సదానందం అవార్డు తీసుకున్నారు. ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అంకితభావం, నిజాయితీగా పని చేయడం వల్ల విశిష్ట సేవా పథకం అందుకున్నాడని ఇల్లందకుంట ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## లింగాపూర్‌లో అక్రమ ఇసుక డంపులు

**ప్రజాపక్షం/మానకొండూర్:** మండలంలోని లింగాపూర్ గ్రామంలో అక్రమ ఇసుక డంపులు ఉన్నట్లు సమాచారం. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు పలు ప్రాంతాల్లో ఇసుక డంపులను పోసి రాత్రి పూజ అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మానేరు వాగు నుంచి ప్రతిరోజు ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. లింగాపూర్ ఇసుక క్వారీ నుంచి ఇసుక తరలించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రతిరోజు సాండ్ టాక్స్ ద్వారా ట్రాక్టర్లలో ఇసుక తరలిపోతుంది. కొందరు ఇసుక ట్రాక్టర్ల యజమానులు సాండ్ టాక్స్ ద్వారా కాకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

# ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలంలో విత్తనాలు,ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్, ఎస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు–అమ్మకాల రికార్డులు, బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. రైతులకు విక్రయించే ప్రతి ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని,నాణ్యమైన,అనుమతి పొందిన విత్తనాలనే విక్రయించాలని డీలర్లకు సూచించారు. నకిలీ, నాసి రకం లేదా అనుమతి లేని వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## నాలుగు ప్రీ-ప్రైమరీ పాఠశాలలకు మహిళా అభ్యర్థుల నుంచి దర-ఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో కొత్తగా మంజూరైన ప్రీప్రైమరీ పాఠశాలలో బోధన శిక్షకులు, ఆయాలు, అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యా అధికారి బండారి మధు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఎంపీపీఎస్ ఇబ్రహీంపట్నం, ఎంపీహెచ్‌ఎస్ కోజన్‌కొత్తూర్, ఎంపీపీఎస్ తిమ్మాపూర్,ఎంపీపీఎస్ గోదూర్ పాఠశాలల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆసక్తి గల మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 6 లోపు ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని, అర్హత వివరాలు, మరింత సమాచారం కోసం ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలని ఎంఈఓ సూచించారు.

## మండల కేంద్రంలో ఘనంగా సంత్ సేవాలాల్ ఉత్సవాలు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ ఉత్సవాలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గిరిజనులు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి అనంతరం పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి మండల ఉపాధ్యక్షుడు లవంగ శివ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు భూఖ్య శేఖర్, ముష్కరి రమేష్, ముత్యాల గంగారాజం కొంపల్లి రాకేష్ , అల్లే లత చంద్రయ్య, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సుష్మా స్వరాజ్‌ను స్మరించుకున్న బిజేపి నేతలు

**ప్రజాపక్షం / చొప్పదండి :** జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేశ్ ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ కాకినాడ తీర్మాణం నుంచి పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదించే వరకు బిజేపి నేత సుష్మా స్వరాజ్ అద్వితీయమైన కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేశ్, ఎడ్ల సురేశ్, ఉప సర్పంచ్ నాగస ముద్రాల సాయికిరణ్, కార్యదర్శులు కాగిత సాయి, ఐద మారుతి, సోష ల్ మీడియా కన్వీనర్ గుండె వెంకటేశ్, బూ త్ అధ్యక్షులు గుంట ఐలయ్య,, తమ్ముడి రాజు పాల్గొన్నారు.

# అండర్–11 క్రికెట్‌లో ప్రతిభ చాటిన సిద్ధార్థ్ రెడ్డి

### భారత మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా సన్మానం



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** జగిత్యాల జిల్లా క్రీడా రంగంలో మరో యువ ప్రతిభ వెలుగులోకి వచ్చింది. జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి కుమారుడు ముస్కు సిద్ధార్థ్ రెడ్డి అండర్ 11క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. చిన్న వయస్సులోనే క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ భవిష్యత్తు క్రికెట్ స్టార్‌గా ఎదుగుతున్న సిద్ధార్థ్ రెడ్డిని భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని యువ క్రీడాకారుడిని అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదల, కఠోర సాధనతో ముందుకు సాగితే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు.క్రీడలపై చిన్ననాటి నుంచే ఆసక్తి పెంచుకున్న తన ఆటతీరుతో కోచ్‌లు,క్రీడాభిమానుల ప్రశంసలు అందుకుంటున్నాడు. అద్భుత బ్యాటింగ్, చురుకైన ఫీల్డింగ్‌తో ఇప్పటికే పలువురు ఎంపికదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు.భారత క్రికెట్ దిగ్గజం అజారుద్దీన్ చేతుల మీదుగా సన్మానం పొందడం సిద్ధార్థ్ రెడ్డికి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు.జిల్లా నుంచి జాతీయ స్థాయి క్రికెటర్‌గా ఎదిగి జగిత్యాల పేరు దేశవ్యాప్తంగా నిలబెట్టాలని స్థానికులు ఆకాంక్షించారు.

# ఐఐఐటీ కి ఎంపికైన విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ఇటీవల విడుదలైన ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో సీటు సాధించిన మండల కేంద్రంకు చెందిన సేవ్వ రిశ్వంత్, బొక్కల చరణ్య, చెట్ల రాఘవిలను మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు.భవిష్యత్తులో చదువుల్లో మరింతగా రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించి శానిటరీ సామాగ్రి అందించారు.పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, వార్డు సభ్యులు ముత్యాల గంగారాజం,ముష్కరి రమేష్, కొంపల్లి రాకేష్,శేఖర్,ఏనుగంటి నరేష్,అల్లే లతా చంద్రయ్య,కదుర్క లక్ష్మి, రాజేందర్, ఏనుగు లక్ష్మి ,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు,తదితరులు ఉన్నారు

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ,ప్రైవేటు, రాజకీయ పార్టీల కార్యాలయాలలో జాతీయ పతాకాలను ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నిజామొద్దీన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై కిరణ్ కుమార్, సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్లు, ఓరుగంటి రమణారావు, మంత్రి వేణు, కర్ర భాస్కర్ రెడ్డి, పెగడపల్లి పంచాయతీలో సర్పంచ్ ఓరగల అరుణ శ్రీనివాస్, అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లోకమల్లారెడ్డి తమ తమ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి నాయకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ఆయా శాఖల సిబ్బంది, రాజకీయ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా ఘన సన్మానం




**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ఇటీవలే విడుదలైన ట్రిబుల్ ఐటీ ఫలితాలలో సీటు సాధించిన నడికుడ గ్రామానికి చెందిన తూర్పు హన్సినిని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా మంగళవారం ఘనంగా సన్మానించారు. మెరుగైన ఉత్తీర్ణతతో సీటు సాధించడం అభినందనీయమని ప్రోత్సాహాన్ని ఇచ్చిన తల్లిదండ్రులు నడికూడా సర్పంచ్ తూర్పు సమత రాజేష్ లను అభినందించారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నడికూడ సర్పంచ్ తూర్పు సమత రాజేష్, మొగిలిపేట మాజీ సర్పంచ్ వన తడుపుల నాగరాజు,ఉపాధ్యాయుడు తోట లింగన్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు జెండా ఎగురవేయగా మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ బివిస్‌ఎస్ వరప్రసాద్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బద్దం గోపి,ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సిహెచ్. గణేష్, మండల మానవ వనరుల కేంద్రం వద్ద మండల మండలం విద్యాధికారి బండారి మధు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి. నవీన్ కుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వనజ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్, విండో కార్యాలయం వద్ద విండో చైర్మన్ జిల్లాల పవన్ ,వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, హై స్కూల్లో హై స్కూల్ హెచ్‌ఎం రాజన్న,కొత్త బస్టాండ్ లోని భరతమాత విగ్రహం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, జెండా ఎగరవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల త్యాగాలను వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయతీలు , పిఎసిఎస్ కార్యాలయాలు,ప్రైవేట్ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. అలాగే మండల పతాకాన్ని గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్ ఆవిష్కరించారు.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని, పార్టీ పతాకాన్ని మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాలలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ డిప్లోమా సాధించిన కరాటే విద్యార్థులు

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ పరీక్షలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన కరాటే విద్యార్థులు వి. హరిప్రిత్, ఏ. హృషికేష్ ఉత్తీర్ణత సాధించి జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ డిప్లోమా అందుకున్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ చేతుల మీదుగా వారికి ప్రశంసా పత్రాలు, మెరిట్ విభాగంలో బంగారు పతకాలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు విద్యార్థుల శారీ రక,మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు మల్యాల రాజు, పవన్ కల్యాణ్, నవీన్, విశ్వతేజ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజారాం రెడ్డి



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలం పోనాకల్ గ్రామంలో అనవసర విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేసి, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజారాం రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న తరచూ విద్యుత్ కోతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. విద్యుత్ సరఫరా అంతరాయంగా ఉండటంతో రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, వృద్ధులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివ జనార్దన్, నాయకులు ఫజల్, శ్రీనివాస్ గౌడ్, భరత్, మున్వర్, సత్యం, శ్రీనివాస్, పురుషోత్తం, రెడ్డి, ప్రేమ, మహేష్, సాయి పాల్గొన్నారు.

# తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుపట్ల హర్షం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేలుకుని అడ్వకేట్స్‌కి ప్రొటెక్షన్ యాక్టును తీసుకురావడం పట్ల న్యాయవాది పరిషత్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి తులా ఆంజనేయులు స్వాగతిస్తు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం తులా ఆంజనేయులు పాత్రికేయులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులు రాష్ట్ర ప్రభుత్వానికి చాలా సార్లు మొర వినిపించడం జరిగింధన్నారు. ప్రభుత్వం న్యాయవాదులపై జరుగుతున్న దాడుల వివరాలను బార్ కౌన్సిల్ తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేయడంతో దీన్ని పరిగణలోకి తీసుకుని ప్రోటెక్షన్ యాక్టును తీసుకురావడం మంచి పరిణామం అన్నారు. అడ్వకేట్స్‌పైన ఎవరైనా దాడులకు పాల్పడినట్లయితే ఆరు నెలల నుండిగ మూడు సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. అలాగే 25 వేల నుండి 50 వేల రూపాయల వరకు జరిమానా కూడా విధిస్తారని తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన ప్రభుత్వానికి న్యాయవాది పరిషత్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.



# అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

## సింగరేణి జిఎం రాధాకృష్ణ



**ప్రజాపక్షం / మందమర్రి :** అనేక ఉద్యమాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ఆదర్శంగా ఎదుగుతోందని సింగరేణి జిఎం రాధాకృష్ణ పేర్కొన్నారు. మందమర్రిలో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర సాధనలో ప్రజల ఐక్యత, ఉద్యమకారుల త్యాగస్ఫూర్తి చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ప్రగతిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. స్థానిక సింగరేణి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జె పురుషోత్తం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. మార్కెట్ సెంటర్‌లో పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు

## సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య



**ప్రజాపక్షం / నస్పూర్ :** ఎందరో త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య విమర్శించారు. నస్పూర్ సిర్కే సెంటర్లో సిపిఐ పట్టణ కార్యదర్శి మిర్యాల రాజేశ్వర రావు, కృష్ణ కాలనీలో సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా జోగుల మల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగాల కల్పన, కార్మికులకు సమాన వేతనాలు, పేదలకు మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. వర్షాల వల్ల పంట కళ్లాల్లోనే ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్యం కొనుగోలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాడుతామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, లింగం రవి, కారుకూరి నగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఇలవేని సారంగపాణి, మండల నాయకులు జోగుల ఆంజనేయులు, తంగళ్ళపల్లి సురేష్, కంచం పోషం, మహ్మద్ రషీద్, నాగపురి సమ్మయ్య, గాజుల సంపత్, మూల రాజయ్య, ఉయ్యాల శంకర్, బాలసాని లక్ష్మణ్, లింగం రాజయ్య పాల్గొన్నారు.

# వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో వేసవి సందర్భంగా దాహం తీర్చే సేవలు

## 76 రోజుల పాటు సాగిన మజ్జిగ, మంచినీరు, అంబలి పంపిణీ




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** నిరుపేదలకు అండగా నిలుస్తు సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలస్తున్న మంచిర్యాల వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో గత 76 రోజులుగా వేసవితాపం నుండి ప్రజల అవసరాలకు అనుగుణంగా చల్లని మంచినీరు, మజ్జిగతో పాటు అంబలి పంపిణీ చేపట్టారు. మంగళవారం రోజులు స్థానిక ఐబి చౌరస్తాలో వేసవి కాలం సందర్భంగా అత్యవసరంగా వివిధ పనుల కోసం రోడ్లపైకి వచ్చే ప్రజలకు, ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారికి ఆసరాగా నిలుస్తు ఉదయం నుండి సాయంత్రం వరకు చల్లని మంచినీరు, మజ్జిగను దాతల సహకారంతో వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఛైర్మన్ పడకంటి శ్రీనివాస్ నేతృత్వంలో పంపిణీ చేపట్టారు. అలాగే గత పదిహేను రోజులుగా అంబలిని పంపిణీ చేశారు. ప్రతిసంవత్సరం వేసవి కాలంలో దాదాపు మూడు మాసాల పాటు ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వాసవిక్లబ్స్ ఈ సంవత్సరం కూడా వేసవి సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ఏడు చోట్ల ఉచిత చల్లని మినరల్ వాటర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. అలాగే ఐబి చౌరస్తాలో మంచినీటితో పాటు మజ్జిగ, అంబలితో పాటు పెరుగన్న కూడా పంపిణీ చేశారు. ప్రతి నెల అమావాస్య సందర్భంగా అన్నదానం , పౌర్ణమి రోజున సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల అధికమాసం కావంతో గోదావరి నది తీరంలోని గౌతమేశ్వర ఆలయంలో వాసవిసక్లబ్స్ ఆధ్వర్యంలో సామూహిక షష్టిపూర్తి మహోత్సవంను కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలలో వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్, క్యాబినెట్ సెక్రటరి సేవ కేశెట్టి వంశీకృష్ణ, ట్రెజరర్ కొంకుముట్టి వెంకటేశ్, పిఆర్ఓ వుత్తూరి రమేష్, జోన్ ఛైర్మన్ పడకంటి శ్రీనివాస్, వాసవిక్లబ్ అధ్యక్షుడు వెనిశెట్టి రాఘవేంద్ర, కార్యదర్శ గుండా మనోహర్, కోశాధికారి బండ శ్రీనివాస్, వనితా క్లబ్ కార్యదర్శి వెనిశెట్టి దివ్య, వేంపల్లి వనితాక్లబ్ అధ్యక్షురాలు పడకంటి రజిత, కార్యదర్శి కుకుడపు గాయత్రి, కోశాధికారి పుల్లూరి మాన్విక, నస్పూర్ మండల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు నకిరెకొమ్ముల రాజేంద్రప్రసాద్, కార్యదర్శి తోట రాజయ్య, యూత్ క్లబ్ అధ్యక్షుడు ముక్తా విశ్వాస్, కార్యదర్శి బోనగిరి ప్రసన్న, కోశాధికారి గందెశ్రీ అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథ ఆలయ ఇఒగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల విశ్వనాథ ఆలయ నూతన కార్యనిర్వహణ అధికారిగా శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకాలం ఇఓగా బాధ్యతలను నిర్వహించిన ముక్త రవి నూతనంగా బదిలీపై వచ్చిన శ్రీనివాస్‌కు బాధ్యతలను అప్పగించారు. విశ్వనాథ ఆలయంలోని అర్చక బృందం నూతన ఇఓను ఘనంగా సత్కరించి వేద మంత్రాలతో ఆశీర్వదించారు.



# త్యాగాల ఫలితమే తెలంగాణ

## బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య



**ప్రజాపక్షం / కాసిపేట :** ఎందరో అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య అన్నారు. కాసిపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ సారథి కెసిఆర్ నాయకత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా 14 ఏళ్లు సాగిన పోరాట ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లపాటు పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపించారని కొనియాడారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ నిరటి రాజేశ్వరి, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సునీల్ కుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ మోటూరి వేణు, ముత్యంపల్లి మాజీ సర్పంచ్ ఆడే బాదు, గోపాల్, తిరుపతి, అక్కేపల్లి శ్రీనివాస్, మారం మహేందర్ పాల్గొన్నారు.

# జన్నారం ఎఫ్ఆర్ఓగా బాబా ఖాదర్ వలి



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం అటవీ శాఖ పరిధిలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ)గా ఎస్కే బాబా ఖాదర్ వలి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సంపద పరిరక్షణ, అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ శాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో అటవీ సంరక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చిన నూతన ఎఫ్ఆర్ఓకు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రహిత యువత భవిష్యత్తే లక్ష్యం

## శ్రీరాంపూర్ సిఐ ఆకుల అశోక్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సమాజంలోని యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, గంజాయి రహిత యువత భవిష్యత్తే ప్రధాన లక్ష్యమని శ్రీరాంపూర్ సిఐ ఆకుల అశోక్ అన్నారు. గంజాయి నివారణలో భాగంగా శ్రీరాంపూర్ బస్టాండ్, ఆటో స్టాండ్, హోటళ్లు, పాన్ షాపులు, పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు, సిగరెట్లు వంటి నిషేధిత వస్తువులను విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పద ప్రదేశాలు, ప్రయాణికుల సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్ఐ మేకల సంతోష్, నార్కోటిక్ టీమ్, స్నిఫర్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మంటలు ఆర్పబోయి వృద్ధుడు మృతి

### ఉదయ్ కిరణ్, ఎస్ఐ



**ప్రజాపక్షం / జన్నారం :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పంట పొలంలో చెలరేగిన మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తూ రేగుంట పోచం (70) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం పొలంలో వ్యాపించిన మంటలను అదుపు చేసేందుకు పోచం ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా మంటలు చుట్టుముట్టాయి. దీంతో తీవ్రంగా కాలిన గాయాలపాలై ఆ యన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జన్నారం ఎస్ఐ జి. ఉదయ్ కిరణ్ తెలిపారు. తిమ్మాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం / బోథ్ :** బోథ్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్లెపూల సత్యనారాయణ మహనీయుల చిత్రపటాలకు పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. జెండా ఆవిష్కరించిన అనంతరం జాతీయగీతం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ తెచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నట్టు తెలిపారు. మార్కెట్ యార్డులో ఉన్న జొన్నలు మొత్త చివరి గింజ వరకు కొంటామని ఆసాఫాబాద్ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మోహన్‌రెడ్డి, డైరెక్టర్లు, యూసప్,జంగాల భోజన్న, మునేశ్వర్, సోమన్న, అత్రం నగేష్, నారాయణ, విజయ్, నందకుమార్, నాయకులు మాజీ సర్పంచ్ మల్లేష్, పన్నాల శమేందర్ రెడ్డి, శేఖర్, రైతులు, పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలంలోని కిసాన్‌నగర్‌లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రి వైద్యాధికారి పుణ్యరాజు 30 మందికి కంటి పరీక్షలు చేసి మందులు అందజేశామన్నారు. అలాగేమోతిబిందు ఉన్న వారిని గుర్తించి శస్త్రచికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆస్పత్రికి తరలించామన్నారు.లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, జోనల్ చైర్మన్ జ్ఞానసాగర్ రెడ్డి, కోశాధికారి వంశీరెడ్డి పాల్గొన్నారు.




## పద్దెనిమిది ఏళ్లుగా ఒకే చోట పాతుకుపోయిన వైద్యాధికారి

### బెల్లంపల్లికి బదిలీ చేసినా డిప్యుటేషన్ ద్వారా మళ్లీ చెన్నూరుకే..

### నిధులు పక్కదారి పట్టిస్తూ కోట్లకు పడగెత్తారనే ఆరోపణలు

### ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

**ప్రజాపక్షం / చెన్నూరు :** ఒకటి కాదు రెండు కాదు ఏకధాటిగా 18 ఏళ్లుగా ఒకే ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ చెన్నూరులోనే ఒక ప్రభుత్వ వైద్యాధికారి పాతుకుపోయాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ఒక ప్రభుత్వ ఉద్యోగి మూడు నుండి ఐదేళ్లకే బదిలీ అవ్వాల్సి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం ఈ వైద్యుడిని ఇక్కడే కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తనతో విధులు నిర్వహించిన డాక్టర్లంతా సాధారణ బదిలీల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికీ, ఈ వైద్యాధికారి మాత్రం కొత్త నాయకులను మచ్చిక చేసుకుని చెన్నూరుకే పరిమితమయ్యాడని విమర్శిస్తున్నారు. గతంలో బెల్లంపల్లికి బదిలీ చేసినా డిప్యుటేషన్ ద్వారా మళ్లీ చెన్నూరుకే వచ్చాడని, ప్రభుత్వ ఆసుపత్రి నిధులను పక్కదారి పట్టిస్తూ స్థానికంగా ప్రైవేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేసుకున్నాడని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సదరు వైద్యాధికారిని




వెంటనే బదిలీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయమై చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి సత్యనారాయణను వివరణ కోరగా, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించేందుకు ఇతర డాక్టర్లు ఎవరూ ఆసక్తి చూపని కారణంగానే అధికారులు తనను ఇక్కడే కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పేదల సొంత ఇంటి కల సాకారం

### మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్

**ప్రజాపక్షం / మందమర్రి :** ప్రభుత్వం పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందని మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ అన్నారు. మందమర్రి మండల పరిధిలోని పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామ పంచాయతీలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలు శాశ్వత నివాసాన్ని పొందుతున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు నాణ్యమైన గృహ నిర్మాణాన్ని చేపట్టి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహ ప్రవేశం చేసిన కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## క్రీడలతో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ

**ప్రజాపక్షం / జన్నారం :** అటవీ గ్రామాలకు చెందిన యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో నడవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఇందన్‌పల్లి ఎఫ్ఆర్ఓ లక్ష్మీ నారాయణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందన్‌పల్లి అటవీ రేంజ్ పరిధిలో వాలీబాల్ టైగర్ కప్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అటవీ రక్షణ, వన్యప్రాణుల సంరక్షణలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. అడవులు సమృద్ధిగా ఉన్నప్పుడే పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల సంచారం అధికంగా ఉంటుందని, అందువల్ల వాహనదారులు నిర్ణీత వేగ పరిమితులను పాటిస్తూ నెమ్మదిగా ప్రయాణించాలని సూచించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో కలమడుగు, ఇందన్‌పల్లి, కామన్‌పల్లి, కవ్వాల్ గ్రామాలకు చెందిన జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. కార్యక్రమంలో అటవీ శాఖ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## విత్తనాల షాపుల్లో రికార్డులు సక్రమంగా ఉండాలి

### మండల వ్యవసాయ అధికారి ఆనంద్ రావు

**ప్రజాపక్షం / జైనూర్ :** విత్తనాల విక్రయ కేంద్రాల్లో స్టాక్ రికార్డులు, కొనుగోలు, అమ్మకాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి సక్రమంగా నిర్వహించాలని జైనూర్ మండల వ్యవసాయ అధికారి ఆనంద్ రావు ఆదేశించారు. జైనూర్ మండల కేంద్రంలోని పలు విత్తనాల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విక్రయించే విత్తనాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, నిల్వ వివరాలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. రైతులకు తప్పనిసరిగా కొనుగోలు బిల్లులు ఇవ్వాలని, అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాల ప్యాకెట్లపై తయారీ, గడువు తేదీలు, బ్యాచ్ నంబర్ పరిశీలించి మాత్రమే విక్రయించాలన్నారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఆనంద్ రావుతో పాటు అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాము పాల్గొన్నారు.



## జన్నారం ఆర్ఐగా వెంకటేష్ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో గంగరాజను కాశీపేటకు, భానుచందర్ భీమిని మండలానికి బదిలీ చేయగా, భీమిని మండలంలో ఆర్ఐగా పనిచేస్తున్న వెంకటేష్‌ను జన్నారం ఆర్ఐగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ

### నితికా పంత్, జిల్లా ఎస్‌పి



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని, వారి త్యాగ ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందని జిల్లా ఎస్‌పి నితికా పంత్ అన్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి పోలీస్ అధికారుల నుండి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మెరుగైన సేవలు అందించేందుకు సమష్టిగా కృషి చేస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందికి సేవా పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్‌నగర్ డిఎస్‌పి వాహిదుద్దీన్, ఆసిఫాబాద్ డిఎస్‌పి అశోక్, పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కౌట (బి విడిసి ఆధ్వర్యంలో ట్రిబుల్ ఐటికి ఎంపికైనా విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం /బోథ్ :** పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి అంజరి కోమలి 561/600, జె, శృతిక 559/600 మార్కులు సాధించారు. అదే విధంగా బాసర ట్రిబుల్ ఐటి కి ఎంపిక అయిన సందర్భంగా కౌట్ల (బి) విడిసి తరపున మంగళవారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కౌట (బి)లో సన్మానించి, ప్రైజ్ మనీ, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విడిసి అధ్యక్షులు పిడుగు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మంచి మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానం చేసి, ప్రైజ్ మనీ షీల్డ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. తల్లి దండ్రులకు, తమ గ్రామానికి గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నవనీత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ విడిసి ఉపాధ్యక్షులు, రాజుబాయి రైటర్ సాయన్న, చంద్రమోహన్, చిన్నయ్యలు, మాజీ ఉప సర్పంచ్ చలికాడి రవీందర్ పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా స్థానిక సర్పంచ్ భోగా ఆనంద్, జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం పచ్చని తోరణాలతో రంగురంగుల ముగ్గులతో అలంకరించారు. ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైపోద్దీన్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/ఎడపల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. పలు శాఖల కార్యాలయాల వద్ద తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దత్తాత్రి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రమ, అలాగే మండల కేంద్రంలోని మంగళ్‌పహాడ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సహకార సంఘాల వద్ద సోసైటీ ఛైర్మన్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సెక్రెటరీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ మేరకు జాన్కంపేట్ గ్రామంలో పంచాయతీ సిబ్బందిని, కార్మికులను పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా నరేష్ ఎన్నిక

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని ఉప్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మారుపాలక నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పార్టీకి సేవలందించిన కొమ్ముల రవీందర్ సేవలను కొనియాడుతూ వారి సేవలను పార్టీ ఉన్నత స్థాయిలో వినియోగించుకోవాలని కోరుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నరేష్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏలేటి మోహన్‌రెడ్డి, సర్పంచ్, ఉపసర్పంచ్ ముత్యం, నాయకులు రాజేశ్వర్, తిరుపతిరెడ్డి, విజయ్, నాగేష్, రాజశేఖర్, శ్రీనివాస్, నవీన్, అనిల్, ఆంజనేయులు, నజీర్, దినేష్ పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి మున్సిపల్ చైర్మెన్ శ్రీమతి అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో వేడుకల అనంతరం చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన అధికారిక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ జిల్లా అధికారులతో కలిసి వేడుకలను వీక్షించిన ఆమె, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈకార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్మల్ పట్ట



ణంలోని 10వ వార్డు గొల్పేట్ కాలనీలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని కొనియాడారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందంజలో ఉండాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ ఎలుగు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మెప్మా ఆర్పీలు సునీత, వనజ, శ్రీదేవి, స్వప్న వార్డ్ ఆఫీసర్ దినేష్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్ : ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఈనెల 4, 6, 8, 10 లలో జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గ్రామ, వార్డు సభల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. సీపీ సాయిచైతన్యతో కలిసి నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీసీలో పాల్గొన్నారు. సభలను విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియకు సహకరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వీసీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు.గ్రామ, వార్డు సభలలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా కృషి చేయాలన్నారు. సభల నిర్వహణకు నిర్దీత షెడ్యూల్ తయారుచేసి తదనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఎంఎఓలను నోడల్ అధికారులుగా నియమించి నిర్దేశిత తేదీలలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభలను నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్‌గల్ మున్సిపల్ పట్టణాలలో వార్డుల వారిగా సభలను ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై చర్చించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వేగవంతం చేయాలని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోనూ కరెంట్ షాక్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై ఈ సభల్లో అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, భుజంగరావు, డీఆర్‌ఓ గీత, డీఆర్‌డీఓ సాయన్న, జడ్పీ సీఈఓ సాయగౌడ్, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మీ, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్ కుమార్, డీఎఓ వీరస్వామి, సీపీఓ రతన్ అధికారులు పాల్గొన్నార.

## ఎడపల్లిలో ఫెర్టిలైజర్ దుకాణాలలో అధికారుల తనిఖీలు

ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో ఫెర్టిలైజర్ దుకాణ సముదాయాలలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. రైతులు లైసెన్సు కలిగిన దుకాణా ద్వారానే వరి విత్తనాలను కొనుగోలు చేసి రసీదును పొందాలని తహసీల్దార్ దత్తాత్రి, ఏవో సిద్దిరామేశ్వర్ లు సూచించారు. ఎడపల్లి మండల కేంద్రంలో గల ఫెర్టిలైజర్ దుకాణాలపై ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి దుకాణాలలో ఉన్న వరి విత్తనాలకు సంబంధించిన బస్తాల నిల్వలపై ఆరా తీశారు. నకిలీ వరి విత్తనాలను కొని రైతులు మోసపోవద్దని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తాత్రి మాట్లాడుతూ.. లైసెన్సులు కలిగిన ఫెర్టిలైజర్ దుకాణాల ద్వారానే రైతులు వరి విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో రైతులు తప్పకుండా రసీదును పొంది పంట కోతకు వచ్చే వరకు భద్రపర్చుకోవాలని అన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని, మండల వ్యవసాయ అధికారికి గాని లేదా టాస్క్‌ఫోర్స్ బృందానికి గాని సమాచారం అందించాలని రైతులకు సూచించారు.



## బాపు నగర్‌లో విద్యార్థులకు సన్మానం, సిబ్బందికి దుస్తుల పంపిణీ



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నగునూరి అనురాధ రాజశేఖర్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్రం సాధించిన ప్రగతిని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లకు నూతన దుస్తులతో పాటు సేఫ్టీ కిట్లు సర్పంచ్ అందచేశారు. అలాగే ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, వారిని సన్మానించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఉప సర్పంచ్ జమున, వార్డు సభ్యులు ఆకాంక్ష, యమున, స్వప్న, ప్రవీణ్, మాంగు, లావణ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ పద్మావతి పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హామీలకే పరిమితమైన జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని, సాధించిన తెలంగాణలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు హామీలకే పరిమితం అయిందని నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకొని టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, రూరల్ ఎమ్మెల్యే, అర్బన్ ఎమ్మెల్యే తదితరులు అందరూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటున్నా హామీలు తప్ప సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్కరికి ఇళ్ల స్థలాలు వచ్చింది లేదని బాధ వ్యక్తం చేశారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులకు వినతి పత్రాలు ఇవ్వడంతో ఇక జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టుల పోరాటాలు, ధర్నాలు నిరసనలు ఉంటాయని స్థలాల సాధన కొరకు ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు, వివిధ పత్రికల చానళ్లలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు

ప్రజాపక్షం/బోధన్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించారు. బోధన్ మున్సిపల్ ఛైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి ఉద్యమ వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్ పర్సన్ తూము శరత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీరు సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దామోదర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ప్రజల ఆకాంక్షల ఫలితమని, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పాషా మోహిన్ ఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్, కౌన్సిలర్లు రామరాజు, జహీరుద్దీన్, ఆది నారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/మోర్తాడ్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మోర్తాడ్ మండల అధ్యక్షుడిగా ఆనంద్ చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ వై శ్రీ మండల ఉపాధ్యక్షులు సుంకేట్ రాజేష్, ఏ ఎంసీ డైరెక్టర్ నవీద్, బీసీ సెల్ మండల అధ్యక్షులు జక్కుం అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, ఎస్టీ సెల్ అధ్యక్షులు వినోద్ నాయక్, మైనార్టీ అధ్యక్షుడు అంజాద్, జనరల్ సెక్రెటరీలు బొట్టు ర వి, గడ్డం రవి, మండల సెక్రెటరీ మామిడి సంజీవ్, హర్షద్ మోర్తాడ్ టౌన్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, మోర్తాడ్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, దొనకల్ విలేజ్ అధ్యక్షులు రవి కాలేం, గంగాదర్, కోరం కిసాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు చొక్కాయి గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎసిఎస్‌లో జెండా ఆవిష్కరణ

ప్రజాపక్షం/మోర్తాడ్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని పిఎసిఎస్‌లో మంగళవారం పిఎసిఎస్ సంఘ అధ్యక్షులు బద్దం అశోక్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షులు దడివే నవీన్, డైరెక్టర్లు నాయకాపు సాయన్న ముత్యాల లక్ష్మణ్, సంఘం కార్యదర్శి కాశీరాం, సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**మావల:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సం ద ర్భంగా మావలలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాల య ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆది లాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఎందరో అమరవీరుల త్యా గాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ప్రజ ల ఆకాంక్షలు నెరవేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ రూరల్:** పట్టణంలోని గిరిజన డిగ్రీ కళాశా లలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివకృష్ణ మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యా గాలు చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రజల ఆత్మ గౌరవం, ఆకాంక్షల సాధనకు నాంది పలికిన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విప్లవకారులు, నాయకులను ఈ సంద ర్భంగా స్మరించుకున్నారు.కళాశాల అధ్యాపకులు, బోధనే తర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**నేరడిగొండ:** మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరి ధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ ఎం.ఎ. ఖలీమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తెలం గాణ ప్రజలు స్వయం పాలన సాధించిన చారిత్రాత్మక రోజుగా జూన్ 2ను గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర సాధ నలో అమరులైన వారి త్యాగాలను విస్మరించకుండా, వారి కుటుంబాలకు అండగా ఉండాలని కోరురు. పార్టీలకు అతీ తంగా నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా మరింత పురోగతి సాధించా లని ఆకాంక్షించారు.డిప్యూటీ తహసిల్దార్ విశ్వనాథ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, సాబ్లె సంతోష్ సింగ్, పండరి, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

**కౌటాల :** కౌటాల మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ని ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కోట ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ఐకెపి కార్యాల యంలో దివ్యాంగులను శాలువాలతో ఘనంగా సన్మా నించి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికా రులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**శ్రీరాంపూర్ :** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ వేడుక లను సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు. సేవా భవన్ నుంచి షిర్కే సెంటర్ వరకు బతుకమ్మలు, ఒగ్గుడోలు నృత్యాలు, ధూంధాం కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జయశంకర్ విగ్రహం, అమరవీరుల స్థూపా నికి నివాళులర్పించి, అంబేద్కర్ విగ్రహం వద్ద జీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత సింగరేణి ఎంతో అభివృద్ధి సాధించి ఉద్యోగులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తోందని చెప్పారు. థర్మల్ విద్యుత్, రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్ వంటి ఇతర రంగాల వైపు సంస్థ అడుగులు వేస్తోందన్నారు. గత ఏడాది కొన్ని కారణాల వల్ల ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలే దని, ఈసారి 100 శాతం ఉత్పత్తి దిశగా సమిష్టిగా కృషి చేసి సంస్థ మనుగడకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రగతి స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు.ఎస్ఓ టు జీఎం ఎన్ సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం అనిల్ కుమార్, ఏజీఎం సుమలత, ఏరియా ఇంజనీర్ రమణ రావ్, ఏజీఎం నవీన్ కుమార్, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవి రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, గ్రూప్ ఏజెంట్లు రవికుమార్, ఎన్ శ్రీధర్, డీజీఎంలు రాజన్న, ఆనంద్ కుమార్, హరినారాయణ, విజయ్ కుమార్, డివై సీఎమ్ఓ రమేష్ బాబు పాల్గొన్నారు.



**జన్నారం :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పుర స్కరించుకుని జన్నారం మండల కేంద్రంతో పాటు మండ లంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ లలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్నారం తహ సీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి. బక్కయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకున్నారు. మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, గ్రామ పంచాయతీలలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలను ఎగు రవేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాధించిన ప్రగతి, అభి వృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధి కారులు, ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**బోథ్ :** 14 ఏండ్ల సుధీర్ఘ పోరాటం, విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించిన తెలంగాణ, తెలంగాణ రాష్ట్ర అవత రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ బోథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో వేలాది మంది విద్యా ర్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. బీఆర్ఎస్. పాలనలో తెలం గాణ అన్ని రంగాల్లో అభివృద్ది సాంధించిందని, రైతు సంక్షేమం, సాగునీరు, విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పనలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలం గాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్య క్షులు శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, మాజీ ఎఎంసి చైర్మెన్ రుక్మన్ సింగ్, జనరల్ సెక్రెటరీ ఎలుక రాజు, పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, యూత్ అధ్యక్షులు మెడిచెల్మా ప్రవీణ్, లైబ్రరీ మాజీ డైరెక్టర్ రమ ణాగౌడ్ , కౌట సర్పంచ్ స్వామి, బాపురెడ్డి, సాగర్ రెడ్డి, గంగమల్లు, సోమేశ్, విడిసి పోతన్న, రౌఫ్ రమణ రెడ్డి, రూప్‌చంద్, రాజారెడ్డి, ఇఫ్తెఖార్, రమణ, రాజారాం, లక్ష్మ ణ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



**నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం నాడు 13 వ తెంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రధాన వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేముల విరేశం ముఖ్య అతిథిగా హాజర య్యారు. తొలుత ఆయన అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం జరిగిన సభలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాదిస్తోందని ఆయన వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాల ఫలాలు అందుతున్నాయని పేర్కొం టూ, జిల్లాను మరింత అభివృద్ధి పథకంలో నడిపించేం దుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ వేడుకల వేధికగా లబ్దిదారులకు భారీ ఆర్థిక సా యాన్ని అందజేశారు. ఇందులో భాగంగా మహిళా సం ఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, అలాగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వ హణ కమీషన్‌కు సంబందించిన 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును లబ్దిదారులకు ప్రభుత్వ వి ప్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వివిధ ప్ర భుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్ళ ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరైన వారి ఎంతగానో ఆకట్టుకున్నా యి. వేడుకల అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన విదు కార్యక్రమంలో అందరూ పాల్గొ న్నారు. అంతకుముందు, జిల్లా కలెక్టర్ క్యాపుం కార్యల యంలోనూ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరి గాయి. పలువురుపాఠశాల విద్యార్థులకు కలెక్టర్ బహుమ తులు మిఠాయిలు, పంపిణీ చేసి, జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అధికారిక వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా , ఎస్పీ జానకీ షర్మిల, అదనపు కలెక్టర్లు, బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎ స్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ, సుశాంత్ సుఖ దేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్‌లతో పాటు వివిధ శాఖల అధికా రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**తానూర్ :** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామబాల్లో మంగళవారం తెలంగాణ ఆవిర్భా దినోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీధర్, తహసిల్దార్, కార్యాలయంలో మహేందర్ నాథ్, విద్యా వన రుల కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీధర్, గ్రామ పంచాయతీ లోజాదవ్ సుగంధ బాయి, మాదవరావు పటేల్ రైతు వేది కలో మనీషా , కస్తూర్బా గాంధీ పాఠశాలలో అలేఖ్య జిల్లా పరిషత్ పాఠశాలలో తాలోడ్ సాయి బాబు, ప్రెస్ క్లబ్‌లో విలేకరి రాందాస్ సొసైటీ కార్యాలయం లో అధ్యక్షుడు నారాయణ రావు పటేల్, పోలీస్ స్టేషన్లో ఎస్‌హెచ్ ఓ జుబేర్, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవే శారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆయా పార్టీల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



**భీమ్‌గల్ :** తెలంగాణ సమాజం ఎంతో పోరాడి, ఎందరో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఇక్కడి అస్తిత్వాన్ని కనుమరుగు చేయడానికి కొన్ని శక్తులు మళ్లీ కుట్రలు పన్నుతున్నాయని బాల్కొండ ఎ మ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తెల ంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ మండల కేం ద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంఓల జాతీయ జెండా ఎగరవేసి మాట్లాడారు. 2001 లో కేసీఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు ఒంటిచత్తో ఒక్కరిగానే బయల్దేరారని గుర్తు చేశారు. బీఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**బాల్కొండ :** అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను ఇక్కడి అస్తిత్వాన్ని కనుమరుగు చేయడానికి కొన్ని శక్తులు మళ్లీ కుట్రలు పన్నుతున్నాయని ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ మండల కేంద్రంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**కోటగిరి :** కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజులలో ఓడించట నికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు తెల్ల రవికుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నర్విహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశామన్నారు. కార్య క్రమంలో కిషన్, నజీర్, శంకర్‌గౌడ్, సమీర్, అరవింద్, గంగాప్రసాద్, గగన్, ఉమాకాంత్, గంగారాం, సందీప్, మసూద్, గంగాధర్, మారుతి, హన్మాండ్లు, సాయిలు, రహీం, గూడు, గంగాధర్, గజేందర్ పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి :** మండలంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడు కలను మంగళవారం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి నివాళులర్పిం చామన్నారు. మండల ప్రత్యేకాధికారి రాజాగంగారాం, ఎంపీడీఓ రాజశ్రీనివాస్, ఎస్సై అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



**మాక్లూర్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మాక్లూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌లు, తహసీల్దార్ కార్యాల యంలో శేఖర్ పిఎస్‌లో ఎస్సై రాజశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలలో స్థానిక మండల ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమ రవీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, ఎస్సై రాజశేఖర్, చిక్టీ గ్రామసర్పంచ్ భూమన్న, ఉప సర్పంచ్ బూరోల్ల సతీష్, మండల, గ్రామసచివాలయ ప్రజాప్రతినిధులు రమేష్, నరేష్, షబ్బీర్, వార్డు మెంబర్ పద్మ, చిట్టెమ్మ, చిక్టీ పంచాయతీ సెక్రటరీ నవీన్, సాయిలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**బోధన్:** బోధన్ మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో విజయ కుమారి జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్య క్రమంలో డివిజన్ పరిపాలన అధికారి వెంకటేష్, బోధన్ తహసీల్దార్ విఠల్, ఏటీఓ రెవెన్యూ సిబ్బంది, ట్రెజరీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.